






ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం..

నిరీక్షణ!

- జిల్లాలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 20.50కోట్లు
- ఏడాది కిందట వన్‌టైం సెటిల్‌మెంట్ చేస్తామన్న ప్రభుత్వం
- ఇప్పటికీ ఊసేత్తని సర్కార్
- మూడేళ్లుగా విడుదల కాని బడ్జెట్
- విద్యార్థులకు అందని స్కాలర్‌షిప్‌లు
- కోర్సులు పూర్తి చేసిన విద్యార్థుల నుంచి ఫీజు వసూళ్లు
- ఇబ్బందులు పడుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులు

కామారెడ్డి, జూలై 10(ఆంధ్రజ్యోతి): గత మూడేళ్లుగా ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత విద్యా సంవత్సరం ముగిసి ఇతర కోర్సుల్లో ప్రవేశించేందుకు సర్టిఫికెట్లకు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతున్నాయి. ఫీజులు కడితే కాని సర్టిఫికెట్లు ఇవ్వమని తెగేసి చెబుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ప్రైవేట్ కళాశాలలకు వన్‌టైం సెటిల్‌మెంట్ చేస్తామని గత ఏడాది కిందట ప్రభుత్వం హామీ ఇచ్చింది. సంవత్సరం దాటుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల ప్రస్తావన తీయకపోవడంతో విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో జిల్లాలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబంధించి రూ.20.50 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

మూడేళ్లుగా అందని ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు

జిల్లాలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై సుమారు 10 నుంచి 15 వేల మంది విద్యార్థులు ఆధారపడి ఉన్నత చదువులు చదువుతున్నారు. రెండేళ్ల నుంచి ప్రభుత్వం ఫీజులను చెల్లించకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి బీసీ, ఈబీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లాలో సుమారు 12 వేల మంది బీసీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఇందులో 10వేల మందికి పైగా స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రైవేట్ కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి గత రెండేళ్లుగా స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ రావడం లేదు. రూ.13కోట్ల వరకు బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. ఎస్సీ విద్యార్థులకు ఏడాది కాలంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. 3,120 మంది విద్యార్థులకు రూ.3.40 కోట్లు విడుదల కావాల్సి ఉంది. ఎస్టీ విద్యార్థులకు సంవత్సరం కాలంగా పెండింగ్‌లో ఉండగా వీరికి సుమారు రూ.2.10కోట్లు 2,627 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కావాల్సి ఉంది. వీరికే కాకుండా మైనార్టీ విద్యార్థులకు సైతం రూ.2కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నట్లు సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు.

ప్రతిపాదనలు పంపినా విడుదల కాని బడ్జెట్

కామారెడ్డి జిల్లాకు చెందిన ఆయా సంబంధిత శాఖల అధికారులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినప్పటికీ బడ్జెట్ విడుదల కావడం లేదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని మెలికలు పెడుతున్నారు. అలాగే విద్యార్థులకు నెలనెల చెల్లించే స్కాలర్‌షిప్ సొమ్మును కూడా విడుదల చేయడం లేదు. జిల్లాలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు, బీఈడీ, డీఎడ్, ఇంజనీరింగ్, నర్సింగ్, బీ ఫార్మసీ తదితర కోర్సులకు సంబంధించి కళాశాలలు ఉన్నాయి. ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలు సైతం ఉన్నాయి. ప్రైవేట్ కళాశాలలో చదివే విద్యార్థులకు నిర్దేశించిన మేరకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తోంది. ప్రభుత్వం ఇచ్చే ఫీజు కంటే ఎక్కువ ఉన్న మొత్తాన్ని విద్యార్థులు చెల్లించాల్సి ఉంటుంది. మెస్‌చార్జీల కింద కోర్సులను బట్టి స్కాలర్‌షిప్ ఇస్తారు. ఈ సొమ్మును నెలనెల కాకుండా ఒకేసారి విద్యార్థుల ఖాతాలో జమ చేస్తారు. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు కేవలం స్కాలర్‌షిప్ డబ్బులను మాత్రమే వారి ఖాతాలో జమ చేస్తారు.

ఆందోళన చెందుతున్న విద్యార్థులు

మూడేళ్ల నుంచి ప్రభుత్వం స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు రాక ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు బోధన, బోధనేతర సిబ్బందికి వేతనాలు చెల్లించేందుకు తంటాలు పడుతున్నారు. కొన్ని కళాశాలల్లో యజమానులు విద్యార్థుల నుంచి ఫీజులు

(మిగతా 8వ పేజీలో)



కళాశాల వద్ద మొక్కను నాటుతున్న ఒడ్డెన్న

ప్రైవేట్ కళాశాలలకు దీటుగా
విద్యార్థులు చదువుకోవాలి

- ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారి ఒడ్డెన్న

రామారెడ్డి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులు చదువుల్లో ముందుండాలని నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారి ఒడ్డెన్న పేర్కొన్నారు. రామారెడ్డి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కామారెడ్డి, నిజామాబాద్ ప్రత్యేక అధికారి ఒడ్డెన్న తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రార్థన సమయానికి కళాశాలను సందర్శించారు. కళాశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. కళాశాల బృందంతో ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. లెక్చరర్లు అందరూ కలిసి ప్రతీ గ్రామంలో గ్రామసభకు వెళ్లి ఆ సభలో ప్రతీ విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు పొందే విధంగా సభలో ఉన్న గ్రామ పెద్ద మనుషులు కృషి చేసే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. పరీక్షలకు అన్ని సబ్జెక్టులకి ప్రతీ విద్యార్థి హాజరయ్యే విధంగా ఆయా సబ్జెక్టుల లెక్చరర్లు దృష్టి పెట్టాలన్నారు. ప్రతీ లెక్చరర్ సబ్జెక్టుల్లో స్లిప్ టెస్టు, అసైన్మెంట్‌ను తప్పకుండా పెట్టాలని తెలిపారు. లెక్చరర్లు ఫైనల్ పరీక్ష ఫలితాలను పెంచే విధంగా ఒక్కో లెక్చరర్ ఐదుగురు విద్యార్థుల చొప్పున అడాప్ట్ చేసుకొని వారందరినీ అన్ని సబ్జెక్టుల్లో పాస్‌అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. స్పోర్ట్స్ ఇన్‌చార్జి లెక్చరర్ సమయానుకూలంగా విద్యార్థులందరికీ ఆటలు ఆడించాలని పలు సలహాలు, సూచనలు, పద్ధతులను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి కళాశాలల జిల్లా కన్వీనర్ షేక్ సలాం, కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ, లెక్చరర్లు రమేష్, సిద్దయ్య, అశోక్, తిరుపతి, నాగేశ్వర్ బాబు, ప్రసాద్, రాజు, చైతన్య, కృష్ణవేణి, వెంకట్ రాజు, జగదీష్, భరత్ కుమార్, రబ్బని, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



లింగంపేటలో పుస్తాకాన్ని ఆవిష్కరిస్తున్న పిట్టల రవీందర్

మత్స్యకారులు కోటీశ్వరులుగా ఎదగాలి

- మాజీ రాష్ట్ర మత్స్యశాఖ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్

లింగంపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : మత్స్యకారులు కోటీశ్వరులుగా ఎదగాలని మాజీ రాష్ట్ర మత్స్యశాఖ ఫెడరేషన్ చైర్మన్ రవీందర్ అన్నారు. ఆయన గురువారం లింగంపేట మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన జాతీయ మత్స్య రైతుల దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయి మట్లాడారు. గత ఆరు దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ మత్స్యరంగంలో నేడు అనేక అవకాశాలు ఉన్నాయని ఈ సందర్భంగా 'తెలంగాణ మత్స్యరంగం సమగ్రా అభివృద్ధి' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు విఠల్, నిజ్జన రమేష్, రాజారాం, సాయికుమార్, క్రాంతికుమార్, సాయికుమార్, శేఖర్, కిషన్, బాలయ్యలతో పాటు మత్స్యకారులు ఉన్నారు.

పార్టీకి కార్యకర్తలే ముఖ్యం



మాట్లాడుతున్న యెండల లక్ష్మీనారాయణ

బాన్సువాడ రూరల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): బీజేపీకి వ్యక్తుల కన్నా కార్యకర్తలే ముఖ్యమని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి యెండల లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బూత్ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రతీ ఓటరును చైతన్యపరిచే బాధ్యత కార్యకర్తలదే అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యక్తిగతంగా చేసిన పనులను గుర్తించి ఓట్లేస్తారని, ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించిన వారికి ప్రజల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో బీజేపీ అవలంభిస్తున్న ప్రజాసంక్షేమ పథకాలకు ఆకర్షితులైనా తాడ్కోల్ గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు, పలువురు బీజేపీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి యెండల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు పార్టీలోకి ఆహ్వానించారు. గురుపౌర్ణిమ సందర్భంగా రఘు, వేదప్రకాష్, పాషాను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నోశెట్టి, జిల్లా ఉపాధ్యక్షుడు పైడిమల్ లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శంకర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి, తుప్తి ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్, విఠల్, రమేష్, ప్రకాష్ పటేల్, హరికృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో చదువుకునే పిల్లలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

కామారెడ్డి టౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ బడుల్లో చదువుకునే పిల్లలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ సభ్యుడు నీల నాగరాజు అన్నారు. గురువారం కలెక్టరేట్ ఏవో అహ్మద్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 26 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని దానిలో 22 లక్షలపైన బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులు పాఠశాలలో చదువుతున్నారని తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, బోలేశ్వర్, రాజు, గంగరాజు, రాజశేఖర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఏవో అహ్మద్‌కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన నోడల్ అధికారి



రికార్డులను తనిఖీ చేస్తున్న నోడల్ అధికారి

బిచ్కుంద, జూలై 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం నోడల్ అధికారి షేక్‌సలాం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో అడ్మిషన్ రిజిస్టర్‌లు, లెక్చరర్ టీచింగ్ డైరీలు, అటెండెన్స్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. డ్రగ్ అవర్నెస్ ప్రోగ్రాంలో పిల్లలు ఏ విధంగా జాగ్రత్తగా ఉండాలో తెలిపారు. ప్రతీ విద్యార్థి బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రతీ క్లాస్ రూమ్‌కు వెళ్లి అధ్యాపకులు క్లాసులు ఏ విధంగా చెబుతున్నారో గమనించారు. అడ్మిషన్లు ఇంకా పెంచాలని ప్రిన్సిపాల్, అధ్యాపకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ శివకుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగం ఒకచోట..
నివాసం మరో చోట!

- నిబంధనలు బేఖాతారు
- సమయపాలన పాటించని ప్రభుత్వ ఉద్యోగులు
- మండలంలోని, కలెక్టరేట్ ఉద్యోగులది అదేతీరు
- ఇబ్బందులు పడుతున్న సామాన్యులు

కామారెడ్డి టౌన్, జూలై 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వం ప్రవేశపెట్టే ఆయా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో వారిదే కీలకపాత్ర. కానీ వారే నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉద్యోగం ఒక చోట ఉంటే నివాసం మరో చోట ఉంటూ సక్రమంగా వారి బాధ్యతలను నిర్వర్తించడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజలకు సేవచేసే అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ పనిచేసే ప్రాంతంలోనే నివాసం ఉండాలనే ప్రభుత్వ నిబంధనలు పేర్కొంటున్నాయి. అందుకు విరుద్ధంగా జిల్లాలోని ఆయా మండలాల్లో, కలెక్టరేట్‌లో పని చేసే ప్రభుత్వ ఉద్యోగుల్లో 70 శాతం మంది నిబంధనలకు విరుద్ధంగా ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నారు. దీంతో అవసరమైన సమయంలో ఉద్యోగులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలు సంబంధిత అధికారి ఏ సమయానికి వస్తారా అని ఎదురుచూడాల్సి వస్తోంది.

సమయపాలన పాటించని ప్రభుత్వ ఉద్యోగులు

పనిచేసే చోట కాకుండా ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న అధికారులు, సిబ్బంది వారు పనిచేసే ప్రాంతాలు దూరంగా ఉండడం వల్ల కార్యాలయాలకు సమయానికి రాలేకపోతున్నారు. కొంతమంది ఉద్యోగులు రవాణా సౌకర్యం సక్రమంగా లేదనే సాకుతో ఇంటికి వెళ్లాల్సిన సమయానికంటే ముందుగానే వెళుతున్నారు. మండలాల్లో రెవెన్యూ, మండల ప్రజాపరిషత్, వైద్య, విద్య, వ్యవసాయం ఇతర ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు సుమారు 70 శాతం మంది ఇదే తరహాలో పని చేస్తున్నారు. ప్రధానంగా తహసీల్దార్, ఎంపీడీఓ, మండల విద్యాధికారి, వైద్యాధికారి, ఉపాధ్యాయులు, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు ఇతర ప్రాంతాలు, పట్టణాల్లో నివాసం ఉంటున్నారు. ఇక కలెక్టరేట్‌లో పనిచేసే వారి సంగతి చెప్పనక్కర్లేదు. నిత్యం నిర్ణీత సమయం అయిపోయాక కార్యాలయానికి వచ్చేవారు. సమయం కాక ముందే వెళ్లిపోయేవారు పదుల సంఖ్యలోనే ఉంటారు. వీరంతా సమయపాలన పాటించరని ఏమైన అంటే ఫీల్డ్ విజిట్‌లో ఉన్నామంటూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తుంటారనే ఆరోపణలు లేకపోలేదు. దీంతో తమ పనులు కాక ప్రజలు రోజుల తరబడి కార్యాలయాల చుట్టు ప్రదీక్షణలు చేస్తున్నారు.



ఇంటి అద్దెలు స్వాహా

ఉద్యోగులకు వారి హోదాలకు అనుగుణంగా వేల రూపాయలను ప్రభుత్వం ఇంటి అద్దెల రూపంలో చెల్లిస్తోంది. కొందరు ఉద్యోగులు పట్టణాల్లో ఉంటున్న స్థానికంగా ఉంటున్నట్లు ఆధారాలు సృష్టిస్తున్నారు. దీంతో అధిక మొత్తంలో ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. అధికారులు స్థానికంగా ఉండకపోవడంతో సామాన్యులు తమ పనులుకాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవచూపి ప్రభుత్వ ఉద్యోగులు పనిచేసే చోటే నివాసం ఉండి సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

క్రీడా అకాడమీలో ప్రవేశాలకు ఎంపికలు

కామారెడ్డి టౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలి, ఎల్‌బీ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన క్రీడా అకాడమీలో ప్రవేశాలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్టు జిల్లా యువజన, క్రీడల శాఖాధికారి కే.యస్ జగన్నాథన్ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి హాకీ, అథ్లెటిక్స్ అకాడమీ బాలుర, బాలికలు, హ్యాండ్ బాల్, ఫుట్‌బాల్ అకాడమీ ఎల్‌బీ స్టేడియంలో బాలుర ప్రవేశాలకు ఈనెల 15, 16 తేదీల్లో ఎంపికలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని అర్హులైన 12 సంవత్సరాల నుంచి 16 సంవత్సరాల వయస్సు కలిగిన బాలురు, బాలికలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ప్రస్తుతం చదువుతున్న పాఠశాల, కళాశాల స్టడీ సర్టిఫికెట్లు, వయస్సు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, క్రీడా ధ్రువీకరణ పత్రాలు, 10 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో ఒరిజినల్, జిరాక్స్‌లతో ఉదయం 7 గంటలకు హాజరు కావాలని తెలిపారు. హా కా అకాడమీ ఎంపిక గచ్చిబౌలి, అథ్లెటిక్స్ అకాడమీ ఎంపిక గచ్చిబౌలి, హ్యాండ్‌బాల్ అకాడమీ ఎల్‌బీ స్టేడియం, ఫుట్‌బాల్ అకాడమీ ఎల్‌బీ స్టేడియంలో ఉంటాయని తెలిపారు.

పాఠశాల భవన సముదాయాల నిర్మాణం పూర్తయ్యేదెన్నడో?

- 19 నెలలు గడుస్తున్నా ముందుకు సాగని నిర్మాణ పనులు
- కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం శూన్యం
- అరకొర వసతుల మధ్య కొనసాగుతున్న జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలు

7



ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు సన్మానం

కమ్మర్‌పల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి పాఠశాల నుంచి నలుగురు, బషీరాబాద్ పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను కమ్మర్‌పల్లి లయన్స్‌క్లబ్ సభ్యులు గురువారం ఆయా గ్రామాల పాఠశాలలకు వెళ్లి విద్యార్థులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆంధ్రయ్య, బషీరాబాద్ హెచ్‌ఎం కనకగంగాధర్, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు సున్నం మోహన్, నోముల నరేందర్, నలిమెల గంగాధర్, కోశాధికారి తెడ్డు రమేష్, బద్దం రాజశేఖర్, లింగారెడ్డి, అనిల్‌రెడ్డి, తదితర సభ్యులు పాల్గొన్నారు.

డొంకేశ్వర్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని యువజన కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్ అన్నారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 27 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడంతో అభినందిస్తు యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి, జనరల్ సెక్రటర బానోత్ సుమన్, హరీష్, నాగరాజు, వైఎస్ గంగాధర్, వంశీ, కిషోర్, శ్యాం, వెంకటేష్, చింటూ, సుధాకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం

కమ్మర్‌పల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈనాయత్‌నగర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త మెట్టు సాయన్న కుటుంబానికి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి గురువారం రూ. 10 వేలు ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త సాయన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి బాధితుని ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట కమ్మర్‌పల్లి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, గ్రామ కార్యకర్తలు ఉన్నారు.

వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన మానాల

బాల్కొండ, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని గురువారం తెలంగాణ కోఆపరేటీవ్ సొసైటీ యూనియన్ ఛైర్మన్ మానాల మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడ్, ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మగ్గిడి ముత్యంరెడ్డి, ఎంపీడీవో భాస్కర్‌రెడ్డి, ఏపీవో ఇంద్ర, బాల్కొండ పంచాయితీ ఈవో , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందిపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఎంపీవో లక్ష్మీ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లను నాటడం వల్ల కలిగే పచ్చదనం, వాతావరణ సమతుల్యత ఏర్పడడమే కాకుండా కాలుష్య నివారణను అరికట్టగలుగుతామన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మహేందర్, ఏపీవో సవిత, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి లక్ష్మణ్‌శాస్త్రీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : వనమహోత్సవంలో భాగంగా గురువారం అంగన్‌వాడీ కేంద్రం వద్ద అధికారులు మొక్కలునాటారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో శివకృష్ణ మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం, ఉపాధి పనులు కల్పించడం, వర్షాకాలం చెపట్టాల్సిన పనులు గురించి ఫీల్డ్ అసిస్టెంట్‌లు పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు జారీచేయడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏపీవో విద్యానంద్, ఏపీఎమ్ శ్యామ్, ఎంపివో శివచరణ్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్ : బోధన్ మార్కెట్ కమిటీ ఆవరణలో గురువారం వన మహోత్సవంలో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చీల శంకర్, వైస్ ఛైర్మన్ వసంత్ రెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విఠల్, కార్యదర్శి భారతి, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, శరత్ రెడ్డి, పాషా మొయినోద్దీన్, దాము, సంజీవ్ రెడ్డి, అల్లె రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య, సలీం, రవిదాస్ పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

కమ్మర్‌పల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పంచాయతీ రాజ్, సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క పుట్టిన రోజు సందర్భంగా కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకులతో పాటు బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జులు ముత్యాల సునీల్‌కుమార్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో కమ్మర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కమిషనర్ కుర్చీకి వినతిపత్రం ఇచ్చి నిరసన



కమిషనర్ కుర్చీకి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఆర్మూర్ టౌన్ , జూలై 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ చాంబర్‌లో బీజేపీ నాయకులు కమిషనర్ కుర్చీకి పుష్పగుచ్ఛం, వినతిపత్రం అందజేశారు. కమిషనర్ రాజు కాంగ్రెస్ నాయకులతో కలిసి మున్సిపల్ పనుల్లో పాల్గొనడం సిగ్గుచేటని, కాంగ్రెస్ నాయకుల్ని పిలిచి వారితో కలిసి కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని కమిషనర్‌గా అన్ని పార్టీల వారిని సమానంగా చూడాలన్నారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి ఉండాలనుకుంటే కమిషనర్ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోవాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్న తీరును బీజేపీ నాయకులు కరపత్రాలు పట్టుకుని కమిషనర్ కుర్చీవద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, నాయకులు పాను శీను, ఆరే రాజేశ్వర్, దన్‌పాల్ శివచరణ్, పులి యుగందర్, ఖాందేష్ శివ, భరత్, ఉదయ్‌గౌడ్, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలకు నోటీసులు అందజేయాలి

ఆర్మూర్ టౌన్ , జూలై 10 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలో ఇప్పటి వరకు కట్టిన అక్రమ కట్టడాలకు నోటీసులు అందజేయాలని బీజేపీ నాయకులు నిరసన తెలిపారు. గురువారం టౌన్‌ప్లానింగ్ అధికారి ఆంజనేయులును బీజేపీ నాయకులు కలిసి మున్సిపాలిటీ చుట్టూ ఉన్న అక్రమ కట్టడాలను ముందు తొలగించి మున్సిపల్ పరిధిలో ఎక్కడ కూడా అక్రమ కట్టడాలు ఉండకుండా కఠినచర్యలు చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ముందుల బాలు, పాను శీను, దోండి ప్రకాష్, ఆరే రాజేశ్వర్, పులియుగేందర్, ప్రసన్న, దన్‌పాల్ శివచరణ్, భరత్, బోడమీది ప్రశాంత్ పాల్గొన్నారు.

రైతులకు అవసరమైనంత యూరియా సరఫరా చేయాలి

ఆర్మూర్ రూరల్ , జూలై 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో కోటి యాభై ఎకరాలలో పంటలు సాగుచేస్తున్నారని, రైతులకు సరిపడా యూరియా, డీఏపీ సరఫరా చేయాలని ఏఐయూకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్, కార్యదర్శి దేవరాం డిమాండ్ చేశారు. గురువారం ఆర్మూర్ పట్టణంలోని సీపీఐఎంఎల్ మాస్ లైన్ కార్యాలయం కుమార్ నారాయన్ భవన్‌లో అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జూన్ మాసంలోనే ఐదు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, డీఏపీ అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి లక్ష యాభైవేల మెట్రిక్ టన్నులు తక్కువ పంపిందన్నారు. దీనిని ఆసరా చేసుకొని వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి యూరియాను మార్కెట్లో అధిక ధరలకు విక్రయించే స్థితి ఏర్పడిందన్నారు. సమావేశంలో జిల్లా సహయ కార్యదర్శి బి. కిషన్, ఆకుల గంగారాం, యు. రాజన్న, జక్కం శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు



ఉప్లూర్‌లో పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

కమ్మర్‌పల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్లూర్ గ్రామంలో కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురుపూర్ణిమ సందర్భంగా ప్రత్యేక వేడుకలను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు నందగిరి దయానంద్, పోలెపల్లి లచ్చయ్య, బద్దం గంగారెడ్డి, ఎనుగందుల శశిధర్, పసుపుల రాజేందర్ పాల్గొన్నారు.

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గురు పూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద వ్యాస మహర్షి చిత్ర పటానికి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముప్కాల్ : ముప్కాల్ మండల కేంద్రం లో పడిలేచిన మర్రిచెట్టు ఆలయ ఆవరణలోని సాయిబాబా మందిరంలో గురుపూర్ణిమ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు సిద్ధ రమేష్, అంజయ్య పాల్గొన్నారు.

పెర్కిట్ : పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దుల గుట్ట ఆస్థాన మహారాజ్ నందీశ్వర మహరాజ్‌కు ఆలయ కమిటి సభ్యులు సుమన్ తిరుమల దంపతులు పంచామృతాలతో పాదపూజ చేసి పట్టువస్త్రాలు పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొడిగెల మల్లయ్య, బోండ్ల ఆనంద్, చరణ్‌రెడ్డి, పీసీ గంగారెడ్డి, ప్రశాంత్‌గౌడ్, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులైన లోక భూపతిరెడ్డి, బద్దం జగదీశ్వర్‌రెడ్డి, చిలువేరి శ్రీధర్, వెల్మ జగదీశ్వర్‌రెడ్డిలను పట్టు శాలువలతో ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

మెండోర : శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురుపూర్ణిమ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ మాట్లాడారు.

ఎడపల్లి : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురు వారం గురుపూర్ణిమ వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆల య కమిటీ సభ్యులు కంజర్ లలిత, కవిత, శ్రీలత, కంజర్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

వేల్పూర్ : గురుపౌర్ణమి సందర్భంగా వేల్పూర్ మండలం అమీనాపూర్ గ్రామ శివారులోని సాయిబాబా ఆలయంలోని గురువారం భక్తులు ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు. పడిగెల గ్రామం లోని బీసీవసతి గృహంలో గురువారం గురు పూజోత్సవం నిర్వహించారు. సందర్భగా హాస్టల్ వార్డెన్ నరేష్, హెచ్‌ఎంలు రాంచందర్, సరోజిని మాట్లాడుతూ విద్యార్థులు పాల్గొన్నారు.

కోటగిరి : ఉమ్మడి మండలంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పొతంగల్, కోటగిరి మండల కేంద్రాల్లోని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం గురుపౌర్ణమిని భక్తులు, ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వివేక్ నగర్ తండాలో జగదాంబా దేవీ శ్రీ సంతు మహరాజ్ సేవలాల్ మారాజు ఆలయంలో వివేక్‌నగర్ తండా గ్రామస్థులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

బోధన్‌రూరల్: బోధన్ పట్టణంతో పాటు సాలూర, బోధన్ మండలాల్లోని అన్ని గ్రామాలలో గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా, మారుతి, జగద్గురు ఆదిశంకరచార్య ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ ఛైర్మన్ అశోక్ రావు కులకర్ణి, వేద పండితులు గణేష్ మహరాజ్, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవీపేట : మండలంలోని నాళేశ్వర్‌లో గురువారం బినోలకు చెందిన వేదపండితులు కృష్ణప్రసాద్ జోషిని సన్మానించారు. గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక యువకులు కృష్ణ ప్రసాద్ జోషిని శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరిన్, హన్మాండ్లు, రమేష్, భోజన్న తదితరులున్నారు.

బాల కార్మికుడి గుర్తింపు

నవీపేట,జూలై10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జమీర్ హోటల్ పని చేస్తున్న 12సంవత్సరాల వయసు గల బాల కార్మికుడిని గురువారం గుర్తించామని ఎస్ఐ వినయ్ తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా మండలంలోని అభంగపట్నంకు చెందిన బాల కార్మికుడిని గుర్తించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. సీహెచ్‌ఎల్ కోఆర్డినేటర్ జ్యోత్స్న దేవి ఫిర్యాదు మేరకు హోటల్ నిర్వాహకుడు షేక్ జమీర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వివరించారు.

సాలూరలో పేకాట స్థావరంపై దాడి

బోధన్‌రూరల్, జూలై10(ఆంధ్రజ్యోతి): సాలూర మండల కేంద్రంలోని శివారులో రహస్య ప్రదేశంలో పేకాట ఆడుతున్న పకడ్బందీ సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని, పేకాట స్థావరంలో లక్షా 3వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎక్కడైన పేకాట నిర్వహిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. పేకాట ఆడి ప్రజలు డబ్బులు పోగొట్టుకోవద్దన్నారు. పేకాట ఆడిన, పేకాట నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదుపులోకి తీసుకున్న వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి హెచ్చరించారు.

గ్రామాభివృద్ధి కమిటీలు చట్ట వ్యతిరేక పనులు చేపట్టవద్దు



సదస్సులో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ సెషన్స్ న్యాయాధికారి

నందిపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు చట్ట వ్యతిరేక పనులు చేపడితే శిక్షలు తప్పవని జిల్లా న్యాయసేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా అడిషల్ సెషన్స్ జడ్జీ భాస్కర్ రావు అన్నారు. నందిపేట మండలం షాపూర్ గ్రామంలో గురువారం జిల్లా న్యాయసేవల ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి భాస్కర్ రావు మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో వీడీసీలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని సమాంతర ప్రభుత్వాలు నడుపుతున్నట్లు తెలిసిందని, సాంఘిక కుల బహిష్కరణ పేరుతో ఇబ్బందులకు గురిచేయడం, జరిమానాలు విధించడం చట్టాల ఉల్లంఘనల కిందికే వస్తుందన్నారు. సమావేశంలో ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, న్యాయవాదులు, అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

- అదనపు జిల్లా కలెక్టర్ అంకిత్



మాట్లాడుతున్న అదనపు జిల్లా కలెక్టర్ అంకిత్

ఏర్గట్ల, జులై 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ బీఎల్‌వోలను సూచించారు. గురువారం మండలకేంద్రంలోని రైతు వేదికలో జరుగుతున్న బీఎల్‌వోల అవగాహన సదస్సుకు హాజరైన అదనపు కలెక్టర్ అంకిత్ పాల్గొని మాట్లాడుతూ బూత్‌స్థాయి అధికారులు ఓటరులిస్టు చాలా కీలకమైందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య, ఆర్ఐ సదానంద్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్ పాల్గొన్నారు.

వేల్పూర్ : శిక్షణలో నేర్చుకున్న అంశాల ప్రకారం ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. గురువారం వేల్పూర్‌లోని రైతు వేదికలో బీఎల్‌వోలకు నిర్వహించిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో బాలకిషన్ , బీటీ శ్రీకాంత్, ఆర్ఐ గోపాల్, బీఎల్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ డబ్బులు ఇవ్వలేదని తల్లిని చంపిన తనయుడు

వర్ని, జూలై 10 (ఆంధ్రజ్యోతి): పెన్షన్ డబ్బులు ఇవ్వడం లేదన్న కసితో కన్న తల్లిని కసాయి కొడుకు కడతేర్చిన సంఘటన వర్ని మండలం జలాల్‌పూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వర్ని ఎస్సై మహేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నక్కపల్లి సాయమ్మ (57) నెలసరి పెన్షన్ డబ్బులు పొందుతోంది. ఈ నేపథ్యంలో ఆమె కుమారుడు సాయిలు చెడు అలవాట్లకు బానిసై తరచూ పెన్షన్ డబ్బుల కోసం ఆమెతో గొడవపడేవాడు. ఈ నెల పెన్షన్ డబ్బులు ఇవ్వాలని అడుగగా అందుకు ఆమె నిరా కరించింది. దీంతో సాయమ్మతో గొడవ పడ్డాడు. ఆమె ప్రతి ఘటించడంతో కుర్చీతో కొట్టి రాయిని తీసుకుని సాయమ్మ తలపైన ఛాతి మీద కడుపుపై బలంగా కొట్టి పారిపోయాడు. తీవ్రంగా గాయపడ్డ మృతురాలికి చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. మృతురాలి చెల్లెలు కుమారుడు మహేష్ ఫిర్యాదు మేరకు ఎస్సై మహేష్ ఘటనా స్థలానికి చేరుకని శవ పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

‘అధికారులు పేదలకు సంక్షేమ పథకాలు అందించాలి’



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మాక్లూర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చూసే బాధ్యత అధికారులదేనని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అన్నారు. గురువారం మాక్లూర్ మండలం మదన్‌పల్లిలో బోర్‌వెల్ పనులను ప్రారంభించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా చెట్లు నాటారు. గ్రామంలోని సమస్యలను ఇంచార్జి కార్యదర్శి సుప్రియను అడిగి తెలుసుకున్నారు. మాక్లూర్ రైతు వేదికలో 71 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ భూములను గుర్తించాలని కబ్జా అయిన భూములను స్వాధీనం చేసుకోవాలని, చెరువుల దగ్గర బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వవద్దన్నారు. చెరువులు కబ్జా కాకుండా చూసే బాధ్యత అధికారులదేనన్నారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచాలని అధికారులు అప్రమత్తంగా ఉండా లని ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల అధికారులు పాల్గొ న్నారు.

కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య పెంచాలి

- ఉమ్మడి జిల్లాల ఇంటర్మీడియట్ ప్రత్యేక అధికారి ఒడ్డెన్న



అధ్యాపకులతో మాట్లాడుతున్న ఒడ్డెన్న

కోటగిరి,జూలై10(ఆంధ్రజ్యోతి): కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను మరింత పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని ఉమ్మడి జిల్లాల ఇంటర్మీడియట్ ప్రత్యేక అధికారి ఒడ్డెన్న సూచించారు. కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. కళాశాలలో పలు రికార్డులను పరిశీలించారు. అడ్మిషన్ల సంఖ్యను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో మొదటి సంవత్సరంలో 260కి పైగా అడ్మిషన్లు ఉండాల్సి ఉండగా తక్కువగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉమ్మడి మండలంలో 400 మందికి పైగా విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో పాసైతే ఇక్కడ అడ్మిషన్లు రాకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలకు వచ్చే విద్యార్థుల హాజరుశాతం తల్లిదండ్రులకు ఉత్తరాలు, ఫోన్‌ల ద్వారా సమాచారం అందించాలని అధ్యాపకులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ కైసర్ పాషా, అధ్యాపకులు అనిల్, దత్తాత్రి, ప్రమోద్, రవీందర్‌ఉన్నారు.

నవీపేట పాఠశాలలో మరమ్మతులు

నవీపేట,జూలై10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు డ్యూయల్ డెస్కులను గురువారం తమ సొంత ఖర్చులతో మరమ్మతులను చేయించారు. పాఠశాలకు చెందిన డ్యూయల్ డెస్కులు గత కొన్ని నెలల క్రితం పాడైపోయి మూలన ఉండగా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు సొంతంగా 85వేల రూపాయలను పోగు చేసుకుని 65డ్యూయల్ డెస్కులను మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జేదీద్య పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

నవీపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శివతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఈర్ల గంగాధర్ తన సొంత ఖర్చుతో విద్యార్థులకు బ్యాగులు, పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన సప్తాహ

మోస్రా,జూలై10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో ఏడురోజులుగా కొనసాగిన సప్తాహ కార్యక్రమం గురువారం గురుపౌర్ణమి సందర్భంగా ముగింపు చేశారు. కార్యక్రమంలో ఏడు రోజుల పాటు ప్రతిరోజు భజన, కాగడహారతి, యజ్ఞం, ప్రత్యేక పూజలు చేశారని, అదేవిధంగా గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేకం, హోమం, అన్నప్రసాదం ఏర్పాటు చేశామని ఆలయ ధర్మకర్త నారాయణ రెడ్డి, పుష్పలత తెలిపారు. కార్యక్రమంలో పురోహితుడు నరేష్, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ తోటలో గెలల కోత

ఏర్గట్ల, జులై 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన ఏలేటి సత్యం అనే రైతుకు సంబంధించిన ఆయిల్ ఫామ్ తోటలో గెలలు కోతను గురువారం ప్రియూనిక్ ఆయిల్ పామ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు బాల్కొండ ఉద్యానశాఖ అధికారి రుద్ర వినాయన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు ఎకరాల్లో కేవలం పక్వానికి వచ్చిన గెలలు మాత్రమే కోయగా ఒక టన్ను వరకు వచ్చిందని, దీని ధర టన్నుకు రూ. 18000 వేలు దిగుబడి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

నందిపేట , జూలై 10 (ఆంధ్రజ్యోతి): నందిపేట మండలంలోని బాద్గుణ గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్ మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో బేస్మెంట్ లేవల్ పూర్తి చేసిన వారికి లక్ష రూపాయల నగదును వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి, ముత్తెన్న, ముత్యంరెడ్డి, సాయిలు, వాహెద్ అలీ, సాగర్, జీవన్ పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

ఎడపల్లి, జులై10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన జడల భూమయ్య అనే వ్యక్తి అప్పుల బాధతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఎడపల్లి గ్రామానికి చెందిన జడల భూమయ్య అనే వ్యక్తి తన కూతుళ్ళ పెళ్లికి చేసిన అప్పుల భారం అధికమై మనస్తాపం చెంది ఎడపల్లి మండల కేంద్రంలోని పులిచెరువు గట్టుపై ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య జడల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

మాంసం వ్యాపారులు పరిశుభ్రతను పాటించాలి

బోధన్‌రూరల్,జూలై 10 (ఆంధ్రజ్యోతి): మాంసం వ్యాపారులు తమ దుకాణ సముదాయాల్లో పరిశుభ్రతను పాటించాలని బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్‌కృష్ణ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని మాంసం దుకాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాంసం దుకాణదారులను ఆయన పర్యవేక్షించారు. మాంసం దుకాణాలలో తప్పకుండా పరిశుభ్రత పాటించాలని, ఈగలు, దోమలు వాలకుండా చర్యలు చేపట్టాలన్నారు. మాంసం దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని దుకాణదారులకు పేర్కొన్నారు. ఆయన వెంట శానిటేషన్ ఇన్స్‌స్పెక్టర్ గణేష్, మున్సిపల్ జవాన్ గోపి, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

కోటగిరి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ కార్మికులపై కార్యదర్శుల వేధింపులు మానుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని సీఐటీయూ జిల్లా నాయకులు నన్నేసాబ్ పేర్కొన్నారు. కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో చందర్‌లకు గురువారం పంచాయతీ కార్మికులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షురాలు రాజేశ్వరి, కార్యదర్శి లింగం, కోశాధికారి జాకీర్ హుస్సేన్, పొతంగల్ మండల అధ్యక్షులు అర్జున్, రజిని, హన్మాండ్లు, సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి పోలీసు సేవలు ప్రారంభం

కోటగిరి,జూలై10(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మండలంలోని 28 గ్రామ పంచాయతీల్లో గ్రామ పోలీస్‌సేవలను ప్రారంభించినట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామస్థాయి పోలీసు అధికారి సెల్‌ఫోన్ నెంబర్, పోలీస్‌స్టేషన్ నెంబర్, ఎస్ఐ నెంబర్‌కు ఫోన్‌చేసే విధంగా గోడలపై వివరాలు ఏర్పాటు చేశారు. జిల్లా సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు గ్రామస్థాయి పోలీసు అధికారుల వివరాలు గోడలపై ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామాలల్లోని పంచాయతీ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద వివరాలు ఉంటాయని, ఏదైనా సమస్య ఉంటే ప్రజలు గ్రామ పోలీసు సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

కల్వర్టును మూసేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

భీమ్‌గల్ , జూలై 10 (ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్ నుంచి బడాభీమ్‌గల్ గ్రామానికి వెళ్లే బైపాస్‌రోడ్డులో ఆర్‌అండ్‌బీ అధికారులు బీటీ రోడ్డు వేశారు. బడాభీమ్‌గల్ నుంచి జంబి గద్దె వరకు మధ్యలో వర్షపు నీరు పోవడానికి కల్వర్టులను నిర్మించారు. కొంతమంది రైతులు కల్వర్టులను మొరం పోసి పూడ్చివేయడంతో వర్షపు నీరు నిల్వడంతో పంట పొలాలు నీట మునిగి నష్టం జరుగుతుందని కల్వర్టులు మూసివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఇరిగేషన్ అధికారులకు రైతులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రవి, శంకర్, బాలకిషన్, నర్సయ్య, ఎలన్న, రాజేశ్వర్, చిన్న గంగారాం పాల్గొన్నారు.

వర్నిలో ఉచిత మెగా వైద్య శిబిరం

వర్ని, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సీసీడీ ఆవరణలో గురువారం మాదాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. శిబిరంలో భాగంగా 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నిరుపేదలకు కళ్ళద్దాలు, థైరాయిడ్, ఈసీజీ, షుగర్ పరీక్షలు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీసీడీ మేనేజర్ ఠాగూర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నగేష్, వైద్యులు కృష్ణప్రసాద్, వేముల స్రవంతి, ఓమిరెడ్డి, లయన్స్ నర్సయ్య, సుబ్బారావు, శివన్నారాయణ, శివ నాగేశ్వర్‌రావు, శివరాజ్, శ్రీను పాల్గొన్నారు.

బోధన్‌లో కుక్కల, దోమల బెడద తీర్చాలని వినతి

బోధన్‌రూరల్,జూలై10(ఆంధ్రజ్యోతి): బోధన్‌లో కుక్కల, దోమల బెడద తీర్చాలని మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. పిచ్చి కుక్కలు చిన్న పిల్లలను చూడకుండా గాయపరుస్తున్నాయని, దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. కావున మున్సిపల్ యంత్రాంగం వెంటనే స్పందించి కుక్కల బెడదను నివారించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా పట్టణంలో దోమలు సైర్వ విహారం చేస్తున్నాయని, దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, మాజీ మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, మాజీ కౌన్సిలర్ ధర్మపురి, నాయకులు అరవింద్, కందికట్ల వాసు, గుంత గంగాధర్, ఏనుగంటి గౌతం గౌడ్, రవీందర్, భూమయ్య, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవన సముదాయాలు.. నిర్మాణం పూర్తయ్యేదెన్నడో?

● 19 నెలలు గడుస్తున్నా ముందుకు సాగని నిర్మాణ పనులు ● కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం శూన్యం
● అరకొర వసతుల మధ్య కొనసాగుతున్న జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలు ● పట్టించుకోని పాలకులు అధికారులు


అసంపూర్తిగా నిర్మాణం నిలిచి పోయిన పాఠశాల భవన సముదాయాలు


పాఠశాల ఆవరణలో వంట గది నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయిన దృశ్యం


కంప్యూటర్ నేర్చుకుంటున్న విద్యార్థుల పనితీరును పరిశీలిస్తున్న కలెక్టర్ (ఫైల్)

నిజాంసాగర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) మన ఊరు.. మన బడి పథకం కింద నిర్మాణం చేపట్టిన పాఠశాలల భవన సముదాయాల నిర్మాణం నిధులను లేమితో నత్తనడకన కొనసాగుతూ ఉంది. పాఠశాల భవన సముదాయాల నిర్మాణం 2023వ సంవత్సరం పనులు ప్రారంభించినా ఇప్పటికీ ముందుకు సాగడం లేదు. ఈ పనుల కోసం గత ప్రభుత్వం (ఎంఓఎంబీ) ఫేస్-1 తో పాటు ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం కోటి 14లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఈ నిధుల మంజూరు కాగానే కూలీ దశలో ఉన్న ప్రాథమిక పాఠశాల పురాతన భవన సముదాయం కూల్చివేసింది. పురాతన భవనాల స్థలంలోని ప్రాథమిక పాఠశాల ఐదు గదులను ఇదే పాఠశాల ఆవరణలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలకు గదుల కొరత ఉండడంతో మరో మూడు గదులను శ్రీకారం చుట్టింది. అప్పటి ప్రభుత్వం డిసెంబరు 23లో నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. ఈ నిర్మాణం పనులు చేజిక్కించుకున్న కాంట్రాక్టర్ చకచకా పురాతన పాఠశాల భవనాన్ని కూల్చివేశారు. కూల్చివేసిన స్థలంలోనే భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టి చురుకుగా పను లను కొనసాగించి పాఠశాల ఆవరణలో 8 గదుల నిర్మా ణాన్ని పూర్తి చేశారు. ఈ గదుల నిర్మాణానికి దా దాపు 80 లక్షల రూపాయలు బిల్లులు రికార్డు అయిన ప్పటికీ అధికార యంత్రాంగం కేవలం 20 లక్షల రూపాయలు చెల్లించి చేతులు దులుపుకుంది. దీంతో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ భవ నాల నిర్మాణం పనులను నిలిపివేశారు. పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజనం చేసేందుకు కేవలం కాంట్రాక్టర్ డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తి చే యడంతో పాటు పాఠశాల గదుల నిర్మాణాలను పూర్తి చేశారు. గదిలోకి ప్లాస్టింగ్, తలుపులు, కిటికీలు ఫ్లోరింగ్, విద్యుదీకరణ పనులు చేపట్టలేకపోయారు. దీంతో పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా మిగిలిపోయిన పాఠశాల భవన సముదాయాలు పాలకులను అధికారులను వెక్కిరిస్తున్న చూసిచూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇదే పాఠశాలలో మార్చి 15వ తేదీన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించడానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ పనులు నిలిచి పోయిన పాఠశాల భవన నిర్మాణాలను పరిశీలించారు. నిర్మాణం పనులు ఎందుకు నిలిచిపోయాయని ప్రధానో పాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నిధులు ఏమిటో నిలిచిపోయాయని ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ వివరించారు. పాఠశాలల భవన సముదాయాలు నిలిచి పోవడంతో ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాలలోని ఓ గదిలో ప్రాథమిక పాఠశాల ఆఫీసు రూమ్ వరండాలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతులు కొనసాగుతూ ఉన్నాయి. ఈ పాఠశాల ఆవరణలో అరకొర వసతుల మధ్యన కొనసాగుతూ ఉండడంతో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల ఆవరణలో శిథిలావస్థకు చేరిన పురాతన పాఠ శాల గది కాంట్రాక్టర్ కూచివేయగా లేకపోయారు. ఈ గదిని కాంట్రాక్టర్ సామాగ్రి ఉంచుకునేందుకు వాడుకుంటున్నారు. పాఠశాల ఆవరణ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థి, విద్యార్థులు ఆటలు ఆడుకోవాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ శిథిలావస్థకు చేరిన పాఠశాల గదిని కూల్చి వేయాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అధికారులకు ఆదేశించిన సబ్ కలెక్టర్ ఆదేశాలను విద్యాశాఖ అధికారులు తుంగలో తొక్కారు. గత ప్రభుత్వం నిధుల మంజూరు ఇచ్చినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం ఈ పథకానికి నిధులు సమకూర్చకపోవడం పట్లనే పాఠ శాలలో భవన సము దాయాల నిర్మాణాలు ముందుకు సాగటం లేదని సర్వత్రా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ పాఠశాలలు నిజాంసాగర్ ప్రాజెక్టు దిగువన అచ్చంపేట గ్రామంలో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో పూర్వం ఈ పాఠశాలను నిర్మాణం చేసి జాతికి అంకితం చేశారు. ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన 50 శాతం విద్యార్థులు వివిధ శాఖల్లో ఉద్యోగాలలో స్థిరపడడం గమనార్హం. ఈ పాఠశాలే ఉమ్మడి జిల్లాలో ఎంతో కీర్తి ఉన్న పాలకులు అధికారులు ఈ పాఠశాల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నా రని ఆరోపణలు వినిపిస్తూ ఉన్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు మన ఊరు మనబడి అనే పథకం కింద నిర్మాణం చేపట్టిన పాఠశాల భవన సముదాయాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించి నిర్మాణం పనులు పూర్తి పూర్తిచేసి పాఠశాలకు అప్పగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


పాఠశాల మధ్యాహ్న భోజన డైనింగ్ హాల్ ఇదే


పాఠశాలల మధ్యన శిథిలావస్థకు చేరిన పురాతన పాఠశాల గది


పాఠశాలల భవన నిర్మాణానికి శిలాఫలకం వేసిన దృశ్యం

ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు ముమ్మర ప్రయత్నాలు

- ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌కు విన్నవించిన వీసీ, రిజిస్ట్రార్‌లు
- ఇంజనీరింగ్ తరగతులు ప్రారంభిస్తామని విన్నపాలు
- ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల వాసుల కల నెరవేరేనా..?!


టీయూలో పరిపాలన భవనం

డిచ్‌పల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణకు భవనం సువిశాలమైన క్యాంపస్, మౌలిక వసతులు, అధ్యాపకులు ఉన్నారని ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తే తాము కోర్సులు నడుపుతామని వీసీ యాదగిరి రావు, రిజిస్ట్రార్ యాదగిరిలు కోరుతున్నారు. గత నెల 24న తెలంగాణ యూనివర్సిటీకి వచ్చిన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ.బాలకిష్టారెడ్డికి వారు వినతి పత్రం సమర్పించారు. వీసీ, రిజిస్ట్రార్‌ల కోరిక మేరకు స్వయంగా తానే చొరవ తీసుకొని సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి తెలంగాణ వర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటీవలే వీసీ యాదగిరి రావు, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణాను కలిసి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుపై విన్నవించారు. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లేదని తెలిపారు. వర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల మంజూరుకు అనుమతి ఇస్తే చాలని, పోస్టులు ఇవ్వకున్న ఇదే విద్యాసంవత్సరం నుంచి ఇంజ నీరింగ్ తరగతులు ప్రారంభిస్తామని వీసీ, రిజిస్ట్రార్‌లు పేర్కొంటున్నారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌ను మరోసారి కలిసి కళాశాల ఏర్పాటు అం శాన్ని పునఃపరిశీలించాలని కోరుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నియోజక వర్గం లోని కోస్గీ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్ కళాశాలకు అనుమతి ల భించింది. మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌కు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయించుకున్నారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలో కళాశాల ఏర్పాటుకు ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు చొరవ తీసుకున్నారు. నిజామాబాద్ జిల్లా అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇంజనీరింగ్ కళాశాల సాధించకపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడు హోదలో సీఎం రేవంత్‌రెడ్డి, నిజామాబాద్‌లో ఇంజ నీరింగ్ కళాశాల ఏర్పాటుకు హామీ ఇచ్చారని కానీ సీఎం అయిన తర్వాత ఇంత వరకు కళాశాల ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ ప్రాంత ఎమ్మెల్యేలు సీఎంతో మాట్లాడి కళాశాల ఏర్పాటు చేయించాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం
- వైస్ చాన్స్‌లర్ ప్రొ.యాదగిరి రావు

తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకోసం ప్రభుత్వానికి నివేదికలు పంపించాము. ఈ విషయమై ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌కు సైతం వివరించాము. ఇటీవల విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణాను కలిసి కళాశాల ప్రాముఖ్యతను వివరించాను. కళాశాల ఏర్పాటుకు తమవంతుగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. ప్రభుత్వం నుంచి సానూలమైన నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాం.

ట్రాక్టర్ యజమాని ఐడియా అదుర్స్

● రోడ్లు పాడవకుండా ప్రత్యేకంగా ట్రాలీ తయారీ


కేజీవీల్స్ ట్రాక్టర్‌ను మరో ట్రాక్టర్‌లో తరలిస్తున్న దృశ్యం

భిక్కనూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో వ్యవసాయ పనుల్లో భాగంగా బురద పనులకు ట్రాక్టర్ యాజమానులు కేజీవీల్స్‌ను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. కానీ వీటితో రోడ్లు పాడై గుంతలు ఏర్పడి ప్రమాదాలకు కారణమవుతుండగా ప్రయాణికులు ఇబ్బందులకు ఏర్పడుతుంటాయి. పోలీసులు, రవాణా శాఖ అధికారులు ఎంత అవగాహన కల్పించినా ఏదోవిధంగా కేజీవీల్స్‌తో చాలా మంది ట్రాక్టర్ డ్రైవర్లు రోడ్లపైనే వెళ్తుంటారు. కానీ భిక్కనూరు మండల కేంద్రంలో మాత్రం ఒక రైతు వినూత్నంగా ఆలోచించి కేజీవీల్స్ ట్రాక్టర్‌ను తరలించేందుకు ఒక ప్రత్యేకమైన ట్రాలీని ఏర్పాటు చేయించి మరోట్రాక్టర్ సహాయంతో ఈ ట్రాలీపై దానిని సులువుగా తరలిస్తున్నాడు. దీంతో రోడ్లు పాడవకుండా ఉండటంతో పాటుగా సమయం ఆదా అవుతుందని ట్రాక్టర్ యజమాని తెలిపారు. కాగా ఈ ట్రాక్టర్ యజమాని ఆలోచనకు ప్రతీఒక్కరు అభినందనలు తెలియజేస్తున్నారు.

టీయూ స్నాతకోత్సవం కోసం ముమ్మర ఏర్పాట్లు


సర్వాంగ సుందరంగా ముస్తాబైన స్వాగత తోరణం


ముస్తాబైన నూతన సైన్స్ కళాశాల

డిచ్‌పల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ ప్రారంభమైన తర్వాత ఈ నెల 16న రెండో స్నాతకోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి గవర్నర్, వర్సిటీ చాన్స్‌లర్ జిష్ణుదేవ్ వర్మ రానున్నారు. ఇందుకు కోసం ముమ్మర ఏర్పాట్లు వీసీ యాదగిరి రావు, రిజిస్ట్రార్ యాదగిరిలు చేయిస్తున్నారు. అందులో భాగంగా స్వాగత తోరణం రంగులు వేసి ముస్తాబు చేస్తున్నారు. నూతన సైన్స్ భవనాన్ని గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సైన్స్ భవన నిర్మాణం ఇప్పటికే పూర్తి అయింది. కళాశాల భవనం రంగులు వేసే కార్యక్రమం కొనసాగుతుంది. చాలా ఏళ్ల తర్వాత స్నాతకోత్సవం జరుగుతుండటంతో వీసీ యాదగిరి రావు, రిజిస్ట్రార్ యాదగిరిలు ప్రత్యేక చొరవ తీసుకొని నిరంతరం పనులు పర్యవేక్షిస్తున్నారు.

వీసీని కలిసిన నర్సింగ్ కళాశాలల వైస్ ఛైర్మన్

డిచ్‌పల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.యాదగిరి రావును గురువారం తిరుమల నర్సింగ్ కళాశాలల ఛైర్మన్ పరమేశ్వర్ రెడ్డి మార్యదపూర్వకంగా కలిశారు. వర్సిటీలోని విద్యార్థులు ఉచితంగా డెంటల్ వైద్య పరీక్షలు నిర్వహిస్తామని వీసీతో ఆయన పేర్కొన్నారు.


వీసీని కలిసిన నర్సింగ్ కళాశాలల రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరమేశ్వర్‌రెడ్డి

స్థానిక సమరానికి రెడీ

● గ్రామాల్లో మొదలైన హడావుడి
● సోషల్‌మీడియాను వాడుకుంటున్న ఆశావహులు
● మొదలైన సిట్టింగ్‌లు.. దావత్‌లు


భిక్కనూరు గ్రామ పంచాయతీ భవనం

భిక్కనూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు నిచ్చిన నేపథ్యంలో ఈ నెల చివరి వారంలో కానీ, ఆగస్టు మొదటి వారంలో కానీ ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందనే వార్తలు జోరందుకున్నాయి. దీంతో అన్ని గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఆశావహులు గ్రామాల్లో టంకుటమార విద్యలన్ని ప్రదర్శిస్తున్నారు. ఇప్పటి నుంచే గ్రామాల్లోనే ఎక్కువ సమయం గడుపుతూ ఇంటింటికి తిరుగుతూ ఈసారి అన్ని కలిసొస్తే సర్పంచ్‌గా పోటీ చేయేందుకు సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు ఇస్తున్నారు. అందివచ్చిన ప్రతీ చిన్న అవకాశాన్ని అశావహులు సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల్లో షైప్ పెంచుతున్నారు. ముఖ్యంగా యువతతో ఎక్కువ సమయం గడుపుతూ వారిని మచ్చిగా చేసుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. తాజా మాజీ సర్పంచ్‌లు రిజర్వేషన్లు కలిసొస్తే మరల పోటీ చేసేందుకు సిద్ధమవుతుండగా గతంలో ఓడిన వారు, నూతనంగా యువత సర్పంచ్ ఎన్నికల్లో పరిక్షించుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లోని వాట్సప్ గ్రూప్‌లు, ఫేస్ బుక్‌లలో ఎక్కువగా ఈ గ్రామ సర్పంచ్‌గా పోటీ చేసేవారు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి, ఎవరినీ ఎన్నుకోవాలి.. తదితర అంశాలపై చర్చలు జోరందుకున్నాయి. కాగా సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావహులు ఈ సారీ ఎంతఖర్చు అయినా పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు బహిర్గతంగా చెబుతున్న పరిస్థితి ఉంది.

ప్రతీ చిన్న అవకాశాన్ని ఉపయోగించుకుంటున్న ఆశావహులు

సర్పంచ్‌గా పోటీచేసేందుకు ఏ చిన్న అవకాశం వచ్చిన ఉపయోగించుకుంటున్నారు. గ్రామాల్లో జరిగే శుభకార్యాలతో పాటుగా ప్రతీ మంచి, చెడు కార్యక్రమాల్లో పాల్గొనడం పాటుగా గ్రామంలో ఏదైనా గొడవలు, పంచాయతీలు జరిగి పోలీసుస్టేషన్ కేసులు అయితే వీరే ముందుంటున్నారు. గ్రామాల్లోనే ఎక్కువ సమయం గడుపుతూ ప్రతిరోజు గ్రామంలో ఇంటింటికి తిరగడం ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసు కెళ్లడం, గతంలో ఎప్పుడు లేని విధంగా అందరితో ఆప్యాయంగా మా ట్లాడటం, వారి ఇళ్లలో వారంలో ఒకటి, రెండు సార్లు సహపంక్తి భో జనా లు, దావత్‌లు ఏర్పాటు చేయ్యడం లాంటివి చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించేందుకు తీవ్రంగా కష్టపడుతున్నారు. ఎవరైనా గ్రామంలో మరణిస్తే ఆర్థిక సహాయాలు చేయడం, నిరుపేదలకు రేషన్ సరుకులు ఇవ్వడం, తదితర కార్యక్రమాలను మొదుల పెట్టారు.

గ్రామాల్లో సిట్టింగులు ప్రారంభం

ఈ నెల చివరి నాటికి గానీ ఆగస్టు నెలలో గానీ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందనే వార్తలు జోరందుకోవడంతో గ్రామాల్లో ఆశావహులు మందు సిట్టింగులకు తెరదించారు. గ్రామాల్లో ముఖ్యంగా రాత్రి సమయాల్లో వారంలో రెండు, మూడుసార్లు యువకులకు, వారి అనుచరులకు, గ్రామ పెద్దలకు మందు సిట్టింగులు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలో ఏదైనా జాతర్లు, ఆషాడం బోనాలు లాంటి కార్యక్రమాలుంటే వాటిల్లో మద్యానికి అయ్యే ఖర్చును పోటీపడి మరీ భరిస్తున్నారు.

సోషల్ మీడియాను వాడేసుకుంటున్నారు

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతీ గ్రామంలో సోషల్ మీడియాను అశావహులు సోషల్ మీడియాను వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారు. దీంతో ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామంలోని వాట్సాప్ గ్రూప్‌లలో ఆక్టీవ్‌గా ఉంటున్నారు. వాట్సప్ గ్రూపులలో ఎక్కువగా ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరిని ఎన్నుకోవాలి, నిలబడే వ్యక్తికి ఏఏ అర్హతలు ఉండాలి, గెలవగానే చేయాల్సిన పనులు, తదితర అంశాలతో ఇటీవల నిత్యం వాట్సప్, ఫేస్‌బుక్‌లలో చర్చలు మొదలయ్యాయి. ప్రతీ గ్రామంలో అశావాహులు వారికి అనుకూలంగా ఉన్నవారితో ఒక గ్రూప్‌ను క్రియేట్ చేసుకుని దానిలో వారందరితో నిత్యం టచ్‌లో ఉంటున్నారు. పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలకు సంబంధించి స్టేటస్‌లు పెడుతూ, విషేస్ చెబుతూ గ్రామాల్లోని వారిని ముఖ్యంగా యువతను మచ్చిక చేసుకుంటున్నారు. రానున్న గణేష్ నవరాత్రికి ఇప్పటి నుండే ఆశావహులు మీకు ఇది ఇస్తాం, అది ఇస్తాం అంటూ ఆఫర్ ప్రకటిస్తూ వాట్సప్ గ్రూప్‌లలో యువకులను హామీలు ఇచ్చే పనిలో పడ్డారు.

పార్టీ మారిన వారిలో మొదలైన టెన్షన్

గతంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మెజార్టీ సర్పంచ్ స్థానాలను 10ఏళ్ల రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ దక్కించుకుంది. కాగా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పెద్దఎత్తున తాజామాజీ సర్పంచ్‌లతో పాటుగా పలువురు ఆశావహులు ఇటీవలే బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లోకి చేరారు. కానీ పదవుల కోసం పార్టీని మారిన వారికి గ్రామాల్లో కొత్త తలనొప్పి మొదలైంది. గ్రామాల్లో వారి అవసరా లకు పార్టీలు మారిన వారికి గ్రామపంచాయితీ ఎన్నికల్లో తమ మద్దతు ఉండదని పలువురు చెబుతున్న పరిస్థితి ఉండగా దానికి తోడు పదవుల కోసం పార్టీలు మారిన వారికి అసలు పోటీ చేసే అవకాశం దక్కుతుందా లేదా, ఒకవేళ టికెట్ వస్తే గెలిచే చాన్స్ ఉంటుందా.. లేదా.. అన్న టెన్షన్ పట్టుకుంది.

గ్రామాన్ని అభివృద్ధి చేసేవారినే ఎన్నుకుంటామంటున్న యువకులు..

ఎవరెన్ని ప్రయత్నాలు చేసిన, ఎన్ని మందు సిట్టింగులు పెట్టిన యువకులు మాత్రం గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేవారికే తమ మద్దతు ఉంటుందని పలువురు యువకులు బహిరంగంగానే వారి అభి ప్రాయాన్ని చెబుతున్నారు. గతంలో ఎన్నో హామీలు ఇచ్చిన పలువురు సర్పంచ్ పదవీ రాగానే ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇష్టారీతిగా వ్యవహరించి గ్రామాభివృద్ధిని మరిచి అడ్డగోలుగా సంపాదించుకున్నారని, ఈ సారి మాత్రం గతంలో మోసగించి పదవీని పొందినటువంటి వారిని కాకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసేవారిని ఎన్నుకుందామని ఆన్‌లైన్ మాధ్యమాల్లో, 10మంది యువకులు కలిసిన చోట చర్చించుకుంటున్నారు. ఎక్కువగా ఈ సారి ఏకగ్రీవాల కోసమే ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

గెలుపు గుర్రాల కోసం పార్టీల వెతుకులాట

గ్రామపంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి నుంచే గెలుపు గుర్రాల కోసం ఆయాపార్టీల నాయకులు వెతుకులాట మొదలుపెట్టారు. గ్రామాల్లో తిరుగుతూ ఎవరిని సర్పంచ్‌గా పోటీ చేసేందుకు అర్హుడని ఆరా తీస్తున్నారు. కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ వారి అభిప్రాయాలను తీసుకుంటున్నారు. ఎలాగైనా జిల్లాలో ఎక్కువ సర్పంచ్ స్థానాలను దక్కించుకోవడానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ వ్యూహాలను రచించడం మొదలుపెట్టాయి. ఏదిఏమైనా ఈ సారి గ్రామ పంచాయితీ ఎన్నికలు చాలా రసవత్తరంగా మారనున్నాయి.

సైబర్ నేరాల బారిన పడవద్దు

నాగిరెడ్డిపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి): సైబర్‌నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, సైబర్‌నేరాల బారినపడి నష్టపోవద్దని భార్గవ్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని తాండూర్ హైస్కూల్లో జిల్లా పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో సైబర్‌నేరాలు, బాల్య వివాహాలు, రోడ్డుప్రమాదాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్, మాదకద్రవ్యాల వాడకంతో కలిగే అనర్థాల గురించి, తదితర అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి తిరుపతి, శేషారావు, పాఠశాల హెచ్‌ఎంవెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసం నోటీసులు జారీ

నాగిరెడ్డిపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి): భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూసదస్సుల ద్వారా రైతుల నుంచి వచ్చిన దరఖాస్తుల నుంచి రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికి మండలంలో 999 మంది రైతులకు నోటీసులు జారీ చేసినట్టు తహసీల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం కోసం రైతుల నుంచి 2674 దరఖాస్తులు స్వీకరించినట్టు ఆయన తెలిపారు.

'వ్యవసాయ యంత్రాలను వినియోగించుకోవాలి'

గాంధారి, జూలై 10(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా అన్నదాతలకు అండగా ఉంటూ పెరుగుతున్న ఖర్చుల నియంత్రణలో ప్రత్యేక చర్యలు తీసుకోవడానికి అగ్రిడోన్ కంపెని ముందుకు రావడం సంతోషకరమని ఏవో రాజలింగం తెలిపారు. వ్యవసాయ పట్టభద్రులతో అధునాతన వ్యవసాయ విధానాలతో నూతన విప్లవంలో భాగంగా అగ్రిడోన్ సేవలు అన్నదాతలకు అందించడంలో ముందంజలో ఉన్నామని కంపెనీ మేనేజర్ ప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శంకర్‌నాయక్, మాజీ ఎంపీటీసీ పత్రిశ్రీను, డీలర్లురైతులు పాల్గొన్నారు.

మాచారెడ్డి పోలీసుస్టేషన్ ఆకస్మిక తనిఖీ

మాచారెడ్డి, జూలై 10(ఆంధ్రజ్యోతి): మాచారెడ్డి పోలీసుస్టేషన్‌ను జిల్లా ఏఎస్పీ చైతన్యరెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేవారు. ఈ సందర్భంగా పోలీసుస్టేషన్‌లో రికార్డులను పరిశీలించి, పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సీఐ రామన్, ఎస్సై అనీల్ ఉన్నారు. మాచారెడ్డి పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న రామారావు, స్వామిని సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విధులు ఎక్కడ నిర్వహించిన సక్రమంగా చేయాలని ఎస్సై అనీల్ సూచించారు.

'దేశసంపదను దోచిపెడుతున్నారు'

కామారెడ్డిటౌన్, జూలై 10(ఆంధ్రజ్యోతి): దేశసంపదను అదాని, అంబానీలకు బీజేపీ ప్రభుత్వం దోచిపెడుతుందని సీపీఎం రాష్ట్ర నాయకులు అబ్బాస్ అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వరంగ సంస్థలైన 55 సంస్థలను ప్రైవేట్ పరం చేశారని దేశ సంపదను అంబాని, అదానిలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్, మోతిరాంనాయక్, కొత్తనర్సింలు, జిల్లా కమిటిసభ్యులు ముదాంఅరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉన్న యూరియా నిల్వల పరిశీలన

ఎల్లారెడ్డి రూరల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వివిధ సొసైటీలలో అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను గురువారం ఏడీఏ సుధామాధురి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గండిమాసానిపేట్, వెల్లుట్ల, మత్తమాల, తదితర సొసైటీలలో 4500ల సంచుల యూరియా అందుబాటులో ఉందన్నారు. రైతులకు ఎకరానికి రెండు బస్తాల యూరియా అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. రైతులు పాస్‌బుక్‌లు, ఆధార్‌కార్డు తీసుకురావాలని, రూ.266కు అందించామన్నారు. కార్యక్రమంలో ఏవో నదిమొద్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారుడి అరెస్టు

కామారెడ్డిటౌన్, జూలై 10(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణానికి చెందిన గంజాయి విక్రయదారుడు అహ్మద్‌బీన్ అసద్‌ను అరెస్ట్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి హన్మంత్‌రావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహ్మద్‌పై కొంతకాలంగా నిఘా పెట్టామని, మండలంలోని నర్సన్నపల్లి రైల్వేగేటు సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న అతడిని తనిఖీ చేయగా అతడి వద్ద 550 గ్రాముల ఎండు గంజాయి (చిన్నచిన్న ప్యాకెట్లలో ఉంచిన) లభ్యమైందన్నారను. గంజాయిని, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సుందర్‌సింగ్, ఎస్సై శరత్‌కుమార్, సిబ్బంది బాపురెడ్డి, ఆయోస్, మారుతీ, శ్రీకాంత్‌రెడ్డి, సరిత, అపూర్వ పాల్గొన్నారు.

బూత్‌లెవల్ అధికారులకు శిక్షణ శిబిరం

పిట్లం జులై 10(ఆంధ్రజ్యోతి):బూత్‌లెవల్ అధికారులకు ఎన్నికలపై శిక్షణ శిబిరము నిర్వహించడం జరిగిందని తహసీల్దార్ రాజనరేందర్ గౌడ్ తెలిపారు. గురువారం స్థానిక రైతు వేదికలో పిట్లం, పెద్దకోడప్గల్ బూత్‌లెవల్ అధికారులకు శిక్షణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ కొత్తగా ఓటరు నమోదు, ఓటరు లిస్టులో తప్పులు, తొలగించడం ఆయా అంశాలపై అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పెద్దకొడప్‌గల్ తహసీల్దార్ దశరథ్, ట్రెనింగ్ అధికారులు కిష్టయ్య, రమేష్‌వర్మ అధికారులు పాల్గొన్నారు.

'నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుంది'

మద్నూర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ అబివృద్ధి చెందుతుందని మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరాస్ సాయిలు పేర్కొన్నారు. గురువారం మద్నూర్ మార్కెట్ యార్డులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఇటీవల బీఆర్‌ఎస్ మాజీ శాసనసభ్యులు హనుమంత్ షిండే కాంగ్రెస్ పార్టీ ఎటువంటి అభివృద్ధి చేయలేదని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గత 19 నెలలుగా చేస్తున్న అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ బాధ్యతల స్వీకరణ

కామారెడ్డిటౌన్, జూలై 10(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ వాలియా, జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడడంతో పాటు సిబ్బంది పనితీరు మెరుగుపడే విధంగా సూచనలు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం రోగులకు తగ్గట్టుగా ఆసుపత్రి భవనం సరిపోనందున దేవునిపల్లిలో నిర్మాణం అవుతున్న కళాశాల భవనం పూర్తయి అందుబాటులోకి రానుందని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు రైస్ కుక్కర్లు, కుర్చీలు వితరణ

బీర్కూర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ లయన్స్ క్లబ్ వారు గురువారం మండల కేంద్రంలోని ఆరు అంగన్‌వాడీ కేంద్రాలకు రైస్ కుక్కర్లు, కుర్చీలు అందజేశారు. లయన్ సంతోష్ కేంద్రానికి ఒకటి చొపున 6 రైస్ కుక్కర్లు అందజేశారు. అలాగే డాక్టర్ రమేష్ అతడి స్నేహితులు ప్రేమ్ కుమార్, సురేష్‌లు ఒక్కొక్క అంగన్‌వాడీ కేంద్రానికి ముడు కుర్చీల చొప్పున 18 కుర్చీలు అందజేశారు. కార్యక్రమంలో బోధన్ లయన్స్ క్లబ్ వెంకటేశ్వర్ రావు, బీర్కూర్ లయన్స్ అధ్యక్షుడు రమేష్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం

మద్నూర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. 6,7,8 తరగతుల్లో మిగిలిన ఖాళీల సీట్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఉమ్మడి నిజామాబాదు జిల్లా కన్వీనర్ నీరడి గంగాశంకర్, మద్నూరు గురుకుల విద్యాలయం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నందాల గంగా కిశోర్ తెలిపారు.

గురుపూర్ణిమ సందర్భంగా ప్రత్యేక పూజలు

నసురుల్లాబాద్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): నసుల్లాబాద్ మండలంలోని నెమిలి గ్రామంలో గల శ్రీ శిరిడి సాయి ఆలయంలో గురువారం గురుపూర్ణిమ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కాగడారతి, అభిషేకం, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం పల్లకి సేవ, కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక బందోబస్తు చేపట్టారు.

సదాశివనగర్ : సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి కృష్ణమందిరంలో గురువారం గురుపూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా పురాత నమైన విగ్రహాలు శారీ గ్రాములు భక్తులందరికి దర్శనం కల్పించి నమస్కరించారు. కార్యక్రమంలో జిల్లా, మండల నలుమూలల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామ శివారులో గల శ్రీ సాయి బాబా ఆలయంలో గురువారం సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పౌండరు విజయ్‌కుమార్, ఆలయ సిబ్బంది, పూజరులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి కృష్ణమందిరంలో గురువారం గురుపూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నలుమూలల నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

తాడ్వాయి : మండల కేంద్రంలోని శ్రీ శబరిమాత ఆశ్రమంలో గురు పౌర్ణమి సందర్భంగా అమ్మవారి పాదుకలను ఊరేగించి ఘనంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గురు పౌర్ణమి సందర్భంగా భక్త ఆర్యవైశ్యంతో మునిగిపోయింది. వచ్చిన భక్తులకు భోజన సౌకర్యాలు ఆలయ కమిటీ సభ్యులు కల్పించారు. అనేక భజన కార్యక్రమాలు, కీర్తనలు మొదలైనవి చేశారు. వచ్చిన భక్తులకు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.తాడ్వాయి మండలంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని నిర్వహించినట్లు మండల అధ్యక్షుడు వెల్మ సంతోష్ రెడ్డి తెలిపారు. మండల శాఖ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక గురువులను బిజెపి కార్యాలయంలో సత్కరించారు. ఇందులో డా.రాంసింగ్ , శంకరప్ప, మహేంద్ర శర్మ, యోగా గురువులు గంగారెడ్డి, బీజేపీ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, ఎల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, అగ్రికల్చర్ రాష్ట్ర కన్వీనర్ గంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు దత్తాత్రేయ ,బీజేపీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి ,రాజాగౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట : లింగంపేట మండలంలోని శెట్పల్లిలోభారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం గురు పూర్ణిమ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు క్రాంతి కుమార్ అధ్యక్షతన శెట్పల్లికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మహారాజుల మోహనాచారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురువు లేని విద్య గుడ్డి విద్య అని గురువు అంటే చీకటిని పారద్రోలేవాడని ఆయన తెలియజేశారు. మహా కవి వేద వ్యాసుడు భారతదేశానికి నాలుగు వేదాలు రుగ్వేదం, యజుర్వేదం, సామ వేదం, అధర్వణవేదం అందించి భారత దేశ గొప్పతనాన్ని చాటారన్నారు. హైందవ సంప్రదాయంలో వేదాలతో పాటు మహాభారత, మహాభాగవతం, అష్టాదశ పురాణాలు రచించిన మహా యోగి అని వేద్య వ్యాసుడి గొప్పతనాన్ని వివరించారు. తల్లిదండ్రులను ఎలా గౌరవిస్తామో విద్యాబుద్ధులు చెప్పిన గురువులను అదేవిధంగా గౌరవించాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో రాంచందర్, గణేష్, ఎల్లేషం, పోషెట్టిలతో పాటు నాయకులు ఉన్నారు

లింగంపేట : గురు పూర్ణిమని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకున్నారు. గురుపూర్ణిమ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్న హారతి అనంతరం వేలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. రాత్రి సాయి పల్లకితో శోభాయాత్ర నిర్వహించారు.



పూజలు చేస్తున్న ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యే

బూత్ లెవెల్ అధికారులే కీలకం

● స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్

మద్నూర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా బూత్‌లెవల్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ బూత్ లెవెల్ అధికారులకు వారు నిర్వహించే ఎన్నికల విధుల పట్ల అవగాహన కల్పించారు. గురువారం మండల కేంద్రంలో ఉమ్మడి మండలాల బూత్‌లెవల్ అధికారులకు ఎన్నికల నిర్వహణ , ఓటరు జాబితా రూపకల్పనలో వారి పాత్ర , ఇంటింటి సర్వే, ఫారం 6, 7, 8 లను ఏ విధంగా చేయాలి, దాంట్లో వస్తున్నటువంటి సమస్యలు , పరిష్కారాలపై టీవీ ద్వారా బిఎల్‌వో లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. భారత ఎన్నికల సంగ్రామం లో ఓటర్ జాబితా తయారీలో బిఎల్‌వోలే కీలకమని బిఎల్‌వో లేనిదే ఎన్నికలు, ఎన్నికల సంఘం లేదనీ అలాంటి గొప్ప పాత్ర బిఎల్‌వోలని గుర్తు చేశారు. ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్, నాయబ్ తహసిల్దార్ శివరామకృష్ణ, గిర్దవార్‌లు శంకర్, సాయిబాబా, రవి, బాలరాజు, దశరథ్, ప్రవీణ్, రెండు మండలాల బిఎల్‌వో లు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాంలు అందజేయాలి...

బీర్కూర్ : ఈ నెల 15లోపు విద్యార్థులందరికీ రెండోజత యూనిఫాంలు అందజేయాలని అడిషనల్ కలెక్టర్ చందర్ ఐకేపీ సిబ్బందిని ఆదేశించారు. గురువారం అడిషనల్ కలెక్టర్ బీర్కూర్ మండలంలో పర్యటించారు. మొదట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు రెండవ జత యూనిఫాంలు అందజేశారు. విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్త టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులకు బోధించాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలన్నారు.

ఎల్లారెడ్డి ఆర్డీవోగా పార్థసింహారెడ్డి

ఎల్లారెడ్డి, జూలై 10(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి ఆర్డీవోగా పార్థసింహారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు కామారెడ్డి ఆర్డీవో ఇంచార్జి బాధ్యతలు నిర్వహించగా నారాయణపేట నుండి బదిలీపై వచ్చిన ఈయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ రెవిన్యూ డివిజన్ పరిదిలోని ప్రజల సమస్యల పట్ల అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు.

ఎంపీడీవోగా బాలకృష్ణ బాధ్యతల స్వీకరణ

రాజంపేట, జూలై 10(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండల నూతన ఎంపీడీవోగా బాలకృష్ణ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల ఎంపీడీవోగా పనిచేసిన ఆయన బదిలీపై రాజంపేట మండలానికి వచ్చారు. కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న ఎంపీడీవో స్థానాన్ని ఇన్‌చార్జ్ ఎంపీవోగా రఘురాం పనిచేశారు. గురువారం ఉదయం ఎంపీఓ రఘురాం, కార్యాలయసిబ్బంది నూతన ఎంపీడీఓ బాలకృష్ణకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

బాన్సువాడ ఎంపీడీవోగా ఆనంద్ బాధ్యత

బాన్సువాడ రూరల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఆనంద్ గురువారం తన కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సిబ్బంది తప్పకుండా సమయ పాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ ముజాహిద్, జూనియర్ అసిస్టెంట్ విఠల్ పాల్గొన్నారు.

పిట్లం :పిట్లం ఎంపీడీవోగా గురువారం రఘు బాధ్యతలు స్వీకరించారు. పిట్లంలో ఎంపీడీవోగా విధులు నిర్వహించిన కమలాకర్ బదిలీపై రెంజల్‌కు వెళ్ళినారు.మెదక్‌లో ఎంపిడిఓగా విదులు నిర్వహించిన రఘు బదిలిపై పిట్లం ఎంపిడిఓ గా బాధ్యతలు చెపట్టగా సిబ్బంది శాలువ, పూల మాలతో స్వాగతం పలికినారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు బలరాం, వినోద్, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

● సబ్‌కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడటౌన్ , .జూలై 10 (ఆంధ్రజ్యోతి) : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి అధికారులకు సూచించారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో ఆమె సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని , దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని , ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల మందు స్ప్రే చేయాలని , పాఠశాలల్లో , వసతి గృహాల్లో స్వచ్ఛమైన తాగునీరు అందించాలని , డెంగ్యూ వ్యాధి నివారించాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో , వైద్యాధికారులు ,ఎంపీడీవో , ఎంపీవో , ఎంఈవో , మున్సిపల్ అధికారులు తదితరులున్నారు.



అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న సబ్‌కలెక్టర్

బస్సు సౌకర్యం

రామారెడ్డి, జూలై 10 (ఆంధ్రజ్యోతి):గొల్లపల్లి గ్రామంలో విద్యార్థిని, విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సును కల్పించారు. సదాశివనగర్ మోడల్ స్కూల్ వెళ్లడానికి విద్యార్థుల కోసం నూతనంగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సుకు పెద్ద ఎత్తున అలంకరణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు బస్సు వద్దకు చేరుకొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్, ఉపాధ్యక్షులు కందిరి నరేష్, జె. రాజేశ్వర్, జె. సాయిలు, కె. మహేష్ పాల్గొన్నారు.

వర్షానికి దెబ్బతిన్న ఇంటి పరిశీలన

రామారెడ్డి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామానికి చెందిన లద్దీస్ బాను ఇల్లు, గోడ పాక్షికంగా దెబ్బతిన్నాయని గురువారం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవికాంత పరిశీలించారు. వర్షాకాలంలో నేపథ్యంలో ఇల్లు, పెంకిటిల్లు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని పలు సలహాలు, సూచ నలు చేశారు.

అటవీశాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం

ఎల్లారెడ్డి రూరల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి జీవరాసులకు స్వచ్ఛమైన ప్రాణవాయువు అందాలంటే చేట్టే ఆధారమని ఎల్లారెడ్డి మండల అటవీశాఖ రేంజ్ అధికారి చరణ్‌తేజ్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి మండలంలోని జీవదాన్ హైస్కూల్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడవుల ప్రాముఖ్యతను వివరిస్తూ జీవరాశి మనుగడకు అడవులే ఆధారమని, అడవుల నుండి స్వచ్ఛమైన గాలి, ఆహార ఉత్పత్తులు, ఔషదాలు లభిస్తాయని అన్నారు. విచ్చలవిడిగా చెట్లను నరకకుండా ప్రతిఒక్కరు అటవీ చట్టాలకు, పర్యావరణ చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. చెట్లను మనం కాపాడితే అవి మనను కాపాడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రకాష్, ఎంఈవో రాజులు, పాఠశాల ఉపాధ్యాయులు, అటవీశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట : రాజంపేట మండలంలోని ఆర్గొండ అటవీప్రాంతంలో గురువారం వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటినట్లు ఫారెస్ట్ రేంజ్ రమేష్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో వనమహోత్సవం నిర్వహించాలని అందరూ భాగస్వామ్యులు అవ్వాలని ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో జరుపుకోవాలని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యవరణ పరిరక్షణలో భాగం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలకృష్ణ, ఎంపీఓ రఘురాం, డిప్యూటి రేంజ్ అధికారి శ్రీధర్, సెక్షన్ అధికారి బాబా, ఏపీఓ శృత్తి గ్రామస్తులు పాల్గొన్నారు

ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం నిరీక్షణ

(5వ పేజీ తరువాయి)

వసూలు చేస్తున్నారని సమాచారం. కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థుల నుంచి మాత్రం కాగితాలు రాయించుకుని ఫీజు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను విడుదల చేసిన తర్వాత తిరిగి తమకు చెల్లిస్తామని చెబుతున్నారని విద్యార్థులు పేర్కొంటున్నారు. రెండు విద్యా సంవత్సరాలు ముగిసిన కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులతో పాటు స్కాలర్‌షిప్ డబ్బులు విడుదల చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఆయా పథకాలకు బడ్జెట్‌ను మళ్లించడంతో ఫీజులు విడుదల కావడం లేదని తెలుస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ డబ్బులను విడుదల చేయాలని విద్యార్థులు, ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు కోరుతున్నాయి.

'విద్యార్థులకు అర్థమయ్యే తరహాలో బోధించాలి'

బీర్కూర్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థులకు అర్థమయ్యే తరహాలో పాఠాలు బోధించాలని జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ వేణు శర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులను, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ వెంకన్న , ఉపాధ్యాయులు ఉన్నారు.

పాఠశాలకు పూర్వవిద్యార్థులు యూపీఎస్‌ల అందజేత

దోమకొండ, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు రూ.40వేల విలువ చేసే రెండు యూపీఎస్‌లను పూర్వవిద్యార్థులు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతరాణి గురువారం తెలిపారు. పాఠశాలకు అవరమున్న రెండు యూపీఎస్‌లను పాఠశాల పూర్వవిద్యార్థులు కంది రవి, కొండ్ల విఠల్, భూపాల్, గోపాల్, రజినీకాంత్‌శర్మ, ప్రేమ్‌రాజ్, అశోక్, ప్రతాపరెడ్డి, నాగరాజు, శ్రీనివాసులు శర్మ అందజేశామన్నారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

ముత్యాలమ్మ పండగ ఆహ్వానపత్రిక అందజేత

భిక్కనూరు, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని భాగిర్తిపల్లి గ్రామంలో జరిగే ముత్యాలమ్మ విగ్రహప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ గురువారం గ్రామస్తులు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీకి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13న ఆదివారం గ్రామంలో ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారని తెలిపారు. అనంతరం ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీని వారు సన్మానించారు. కార్యక్రమంలో మాజీవిండో చైర్మన్ పల్లెర్ల సంతోష్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

భిక్కనూరు, జూలై 10(ఆంధ్రజ్యోతి): లబ్దిదారులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని భిక్కనూరు ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను హౌజింగ్ డిఈఈ సుభాష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం నాణ్యతతో చేపట్టాలన్నారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను త్వరగా నిర్మించుకునేలా గ్రామకార్యదర్శులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సౌజన్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

భిక్కనూరు గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

భిక్కనూరు, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని సిద్ధరామేశ్వరనగర్ గ్రామశివారులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్యాధికారి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందు లు అందజేశారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ కిషన్, హెచ్‌ఈవో వెంకటరమణ, సూప్‌వైజర్ రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌పై రైతులకు అవగాహన

రాజంపేట, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని శివాయిపల్లి గ్రామంలో గురువారం రైతుపొలం బాట కార్యక్రమం నిర్వహించినట్లు డీఈ కళ్యాణ్‌చక్రవర్తి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట సెక్షన్ ఎస్ఎస్ 07/63కేవీఏ గ్రామ రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. రైతులు పొలం పనులు చేసే సమయంలో విద్యుత్ సరాఫరా ఉన్నప్పుడు ప్రతి ఒక్కరైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రమాదాల భారిన పడకుండా రైతులకు పలు సూచనలు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ నాందేవ్, లైన్ ఇన్‌స్పెక్టర్ మసూద్‌అలీ, ప్రతాప్,లైన్‌మెన్ బ్రహ్మం, సుధాకర్‌రైతులు పాల్గొన్నారు.

కమిటీల నియామకంలో నిబంధనలు పాటించాలి

కామారెడ్డి రూరల్, జూలై 10: దేవాలయాల్లో కమిటీల నియామకం చేసేటప్పుడు చట్టంలో పొందుపరిచిన నిబంధనలను తుచ తప్పకుండా పాటించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టిగిని శంకర్ తెలిపారు. గురువారం కామారెడ్డి జిల్లాలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో విలేఖర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఈ నియామకాలు జరగాలని, దళిత అభ్యర్థిని పునర్నిర్మాణ కమిటీకి అధ్యక్షుడిగా నియమించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బస్వాపూర్‌లో మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

భిక్కనూరు, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని బస్వాపూర్ గ్రామంలో మద్యానికి బానిసై ఒకరు ఆత్మహత్య చేసుకున్నట్లు భిక్కనూరు ఎస్సై దత్తాద్రి గురువారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం గ్రామానికి చెందిన కందూరి లింగం(55) మద్యానికి బానిసై కుటుంబసభ్యులతో నిత్యం గొడవపడేవాడన్నారు. జీవితంపై విరక్తి చెంది ఇంటి స్లాబ్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

చుక్కాపూర్ ఆలయ అభివృద్ధికి దాత విరాళం

మాచారెడ్డి, జూలై 10(ఆంధ్రజ్యోతి): చుక్కాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి ఆలయ అభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన శాంత-వెంకట్‌రెడ్డి దంపతులు రూ.25021లను గురువారం ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డికి అందజేవారు. ఈ సందర్భంగా చైర్మన్ దాత కుటుంబసభ్యులను సన్మానించారు.